## ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



2 లో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం 17, సెప్టెంబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



2లో

### బీజేపీకి దగ్గరయ్యేందుకే..

# కమ్యూనిస్టులకు దూరం

ఇండియా కూటమి సాకుతో పొత్తు ధర్మానికి కేసీఆర్ తూట్లు

అఖండ భారత స్ఫూర్తికి బీజేపీ విఘాతం


సనాతన ధర్మం అమలే దాని లక్ష్యం

బీజేపీ నుంచి దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం

సాయుధ పోరాట' చరిత్ర వక్రీకరణ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





**జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి పర్యటన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

### ఖమ్మం జిల్లాపై ప్రజలు ఈసారి కూడా

# కరుణ చూపాలి

### చింతకాని మండల పర్యటనలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నన్నక కోటయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీగా గెలిపించుకోవాలని, అందుకు ప్రజల కరుణ ఈసారి కూడా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో



2 లో



5లో

# విజయ భేరి సభను జయప్రదం చేయండి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

నేడు హైదరాబాద్ తుక్కుగూడ లో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయ భేరి సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు



# ఖమ్మం జిల్లా పై ప్రజలు ఈసారి కూడా కరుణ చూపాలి





(మొదటి పేజి తరువాయి)

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించి రూ.80లక్షలతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండలం గాంధీ నగర్ లో రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. నేరడ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వారు ప్రారంభించారు. కోదుమూరు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం కోదుమూరులో జరిగిన సభలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులు ఎప్పుడైనా చూసారా.. ఇన్ని కోట్లు ఏ ప్రభుత్వం ఇచ్చిందో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఇక్కడ బీఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలిచి, ప్రత్యర్థ పార్టీలకి డిపాజిట్ కూడా రాకుండా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని, ప్రతి సారి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు నమోదు కాగా ఈ సారి అది సీన్ రివర్స్ కబోతాఉందని, ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు %దీ=ూ% గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఆత్మ విశ్వాసంతో పని చేయాలని.. అప్పుడే విజయం మనది అవుతుంది అని స్పష్టం చేశారు.కలిసి కట్టుగా పని చేసి జిల్లాలో అన్ని సీట్లు గెలిపించుకుని, విజయం సాధించి అనుకున్న లక్ష్యం ను పూర్తి చేసి కేసీఅర్ కి ఖమ్మం జిల్లాను గిఫ్ట్ గా ఇవ్వలని కోరారు.మధిర నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.మన గ్రామాలను మనమే బాగు చేసుకునే అదృష్టం మనకు ముఖ్యమంత్రి కేసీఅర్ గారు కల్పించారని, దాన్ని కొనసాగించాలంటే మనం మన ప్రభుత్వం ను గెలిపించుకోవాలని అన్నారు.

# బీజేపీకి దగ్గరయ్యేందుకే కమ్యూనిస్టులకు దూరం







**ఇండియా కూటమి సాకుతో పొత్తు ధర్మానికి కేసీఆర్ తూట్లు**
**అఖండ భారత స్ఫూర్తికి బీజేపీ విఘాతం**
**సనాతన ధర్మం అమలే దాని లక్ష్యం**
**బీజేపీ నుంచి దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం**
**సాయుధ పోరాట' చరిత్ర వక్రీకరణ**
**వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ ఇండియా కూటమిలో ఉందనే పేరుతో.. కమ్యూనిస్టులతో పొత్తు ధర్మానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తూట్లు పొడిచారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బీజేపీ ప్రమాదకరంగా పరిణమిస్తున్న దశలో కమ్యూనిస్టుల సహాయంతో మునుగోడు ఎన్నికల్లో గట్టెక్కిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ బలోపేతం అవుతున్న దృష్ట్యా బిజెపికి దగ్గరయ్యేందుకు కమ్యూనిస్టులకు దూరమయ్యారని తెలిపారు. ' అసెంబ్లీలో నిన్ను రక్షిస్తా... పార్లమెంట్లో నన్ను రక్షించు' అనే రీతిలో బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమవుతున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో కలిసి తమ్మినేని హాజరై ప్రసంగించారు. మునుగోడు ఎన్నికల ఆసరాతో తెలంగాణలో రాజ్యాధికారం కోసం బిజెపి వ్యూహం పన్నిందని తెలిపారు. ఈ ప్రమాదాన్ని గుర్తించే కమ్యూనిస్టులు కెసిఆర్ విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ పొత్తు ధర్మాన్ని కొనసాగించాలన్న కేసీఆర్ కాంగ్రెస్ ఉన్న ఇండియా కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారనే సాకుతో తమకు దూరమయ్యారని తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ప్రధానం కాదన్నారు. కేరళలో కాంగ్రెస్ తోనే కమ్యూనిస్టులు పోరాడుతున్న విషయాన్ని ప్రస్తావించారు.

**బీజేపీది అఖండ భారత స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం..**

అఖండ భారత పోరాట స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం బిజెపిదని పునరుద్ఘాటించారు. సనాతన ధర్మాన్ని వదలాలన్న ఉదయనిధి స్టాలిన్ పై బిజెపి సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. సనాతన ధర్మం అంటే మనుధర్మం, కులధర్మం అన్నారు. భూమి సమస్య, సామాజిక అణచివేత, ప్రజాస్వామ్య హక్కుల హరింపుకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. ఈ సభలో సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం. సుబ్బారావు, అఫ్రోజ్ సమీన, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, చింతలచెర్వు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న

# ఎకో ఫ్రెండ్లీ గణనాథులు తయారీ


**- మట్టి, కూరగాయలతో గణపయ్యలను తయారుచేసిన చిన్నారులు.**

**- ఆలోచింపజేసిన పాఠశాల చిన్నారుల ర్యాలీ**

ఖమ్మం, ఎడ్యుకేషన్, కెరటం న్యూస్







స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు ఎకో ఫ్రెండ్లీ గణనాథుల ప్రతిమ లను తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిం చారు. పాఠశాల చిన్నారులు మట్టితో వివిధ ఆకృతుల్లో తమ చిన్నారి చేతులతో గణపయ్యలను ఓపికగా తయారు చేశారు. అదేవిధంగా కూరగాయలు వంకా య, సొరకాయ, టమాట,కీరా దోసకా య, పచ్చిమిర్చి, క్యాప్సికం, యాపిల్, కొబ్బరికాయలతో, పసుపు, వరి పిండితో గణపయ్యలను శోభాయమానంగా తయారుచేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులు తాము తయారుచేసిన వివిధ రకాల గణనాధులతో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ గణనాథులను తమ పాఠశాల చిన్నారులు సొంతంగా తయారు చేసి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. మట్టి గణపయ్యలనే పూజించాలని , ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన ప్రతిమలను పూజలకు ఉపయోగిం చకూడదని అవగాహన పెంచేం దుకు తమ పాఠశాల చిన్నారులు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణనా ధులను తయారు చేసి నగరవాసుల్లో చైతన్య నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ పై ప్రజల కోసం ఎర్పాటు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణి కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఖమ్మం కార్పొరేషన్ వ్యాప్తంగా 7వేల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నామని అన్నారు. మట్టి వినాయకుడి ప్రతిమలను పూజించాలని ఉద్దేశంతో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి పొత్సహిస్తున్నని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ,



ప్రశాంత లక్ష్మీ, టున్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ఆకుల మూర్తి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# విజయ భేరి సభను జయప్రదం చేయండి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నేడు హైదరాబాద్ తుక్కగూడ లో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయ భేరి సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ సమావేశం తెలంగాణలో నిర్వహించడం చారిత్రక ఘట్టమని అన్నారు.దేశంలో రాష్ట్రంలో నేడు పాలకులు ప్రజలపై అనేక భారాలు మోపుతూ ప్రజా పాలనను పక్కన పెట్టి కొందరి క్యాపటిలిస్టులకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ కు అండగా నిలవాలని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా ఉండాలని కోరారు.ప్రజా పరిపాలన ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని విపక్ష కుటమలన్ని కాంగ్రెస్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విజయ భేరి సభకు అన్ని చోట్ల వాహనాలను సిద్ధం చేశామని ఎన్ని ఇబ్బందులు ఎదురు అయినా ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఖచ్చితంగా సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు హైద్రాబాద్ లో జరగనున్న కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ సమావేశం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా సభకు హాజరై కాంగ్రెస్ జన బలం ఎంటో నిరూపించాలని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... ప్రపంచంలో ఉన్న అన్ని పార్టీలో కెల్ల అత్యంత కీలక మైన కమిటీ

ఐఎన్సి సీడబ్ల్యుసి అని అన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన సమావేశం మన రాష్ట్రం లో జరగడం గర్వకారణం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హడావిడిలో ఆయా పథకాల ప్రకటనలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కు మాత్రమే అవి అందేలా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క పతకం సజావుగా పూర్తి చేయలేదని ఆరోపించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తధ్యమని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రతి ఒకటి ఖచ్చితంగా నెరవేర్చుతామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు హామీల అమలు చేయడం పెద్ద విషయం కాదని ఒక్కసారి కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్య నిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు జిల్లా %ూ% సెల్ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లాకిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా స్క సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్రరావు, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ భేగ్, నగర కాంగ్రెస్ నాయకులు మహమూద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

### నామకు, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి

### ఎంపీ నామ చొరవతో ఖమ్మం జిల్లాలోని 62 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 24.82 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వక్తల ఉద్ఘాటన



ఖమ్మం, సెప్టెంబర్ 16, కెరటం న్యూస్

ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి, పరిష్కరించే సత్తా ఉన్న గొప్ప మానవతావాది నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 62 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24.82 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సాయం కావాలని ఎవరొచ్చి అడిగినా కదనకుండా ఆదుకునే నాయకుడు నామ అని కొనియాడారు. గతంలో నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా సొంత ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లో ఇంటింటికి మంచినీటిని సరఫరా చేయడమే కాకుండా కరోనా సమయంలో పెద్ద ఎత్తున మాస్కులు, శానిట్కెజర్లు అందించి, గ్రామాల్లో భారీగా అన్నదాన కార్యక్రమాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడు నామ అని అన్నారు. నిత్యం పేదలకు వెన్నుదన్నుగా ఉంటూ వారి సంక్షేమానికి రేయింబవళ్లు శ్రమిస్తూ ప్రజా వాణిని పార్లమెంట్‌లో వినిపిస్తూ తన గళం ద్వారా సమస్యలు పరిష్కరిస్తూ జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక భూమిక పోషిస్తున్న నామకు రానున్న ఎన్నికల్లో చేదోడు వాదోడుగా నిలిచి,మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ప్రతి నెలా ఎంపీ నామ నాగేశ్వరరావు ద్వారా కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం చరిత్ర అన్నారు. గతంలో ఏ ఎంపీ చేయని విధంగా నామ నాగేశ్వరరావు పేదల పక్షాన నిలబడి, ఆదుకుంటున్నారని అన్నారు.గతంలో సీఎంఆర్ఎఫ్ అంటే ఏమిటో కూడా ప్రజలకు తెలిసేది కాదని, కొద్దోగొప్పో పలుకుబడి ఉన్న వారికే అరకొరగా సాయం అందేదని, కానీ నేడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయినా తర్వాత ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ఈ పథకం కింద సాయం అందుతుందన్నారు .దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, తెలంగాణాను నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దిన కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి, మద్దతుగా నిలవాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీడీకే రత్నం, పార్టీ సీనియర్ నాయకులు మీగడ శ్రీనివాసరావు, వైరా,కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, చిరంజీవి, పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లాల్ మహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డపనేని రామారావు, గోపవరం సొసైటీ అధ్యక్షులు



చెరుకుమల్లి రవి, ఎదునూరి శ్రీను, సర్పంచుల సంఘం మండల నాయకులు చల్లా మోహన్‌రావు, పార్టీ కొణిజర్ల మండల నాయకులు డేరంగుల బ్రహ్మం, సింగరేణి, తిరుమలాయపాలెం మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, జానీబాబు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, చాపలమడుగు బెన్నీ, ఈసం మురారి ( వైరా ), మధిర, వైరా నియోజకవర్గాల సోషల్ మీడియా ఇన్చార్జీలు తాళ్లూరి హరీశ్, సింగవరపు నరేశ్, వివిధ మండలాల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు.



### 1969 తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయబద్ధమైన

# డిమాండ్‌ను పరిష్కరించాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూలగుండ్ల శ్రీహరి మాట్లాడుతూ 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని వారికి గుర్తింపు కార్డులు , ఆరోగ్య నిమిత్తం కావాల్సిన హెల్త్ కార్డులు , డబుల్ బెడ్ రూమ్ ఇల్లు , పెన్షన్ , బస్సు మరియు రైలు పాస్లు , 69 ఉద్యమకారులుగా గుర్తింపు వున్నవారికి 2 ఎమ్మెల్సీ , ఒక ఎంపీ సీటు ఇవ్వాలని , ప్రభుత్వం నుండి రావల్సిన సంక్షేమ పథకాలు , రాయితులు అందించాలని పైన ఉదహరించిన మా విన్నపాలను మీ పై అధిష్టానానికి విన్నవించి మాకు తగు న్యాయం చేసేవిధంగా మానిఫెస్టో లో పెట్టి ఎవరు మాకు న్యాయం చేస్తే వారికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న మా ఉద్యమ కుటుంబాలు ఉద్యమ కారులు మీకు మా ఓటు రూపాన సహకరిస్తామని అన్నారు . తెలంగాణ రాష్ట్రములో 10 జిల్లా ల నుండి 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమములలో చురుగ్గా మేము అందరమూ పాల్గొనాము . ఆనాటి వారందరము తెలంగాణ రాష్ట్రముగా ఏర్పడినాము అనాడు విద్యార్థులు ఉద్యోగులు సకలజనులు కలిసి రాస్తా రోకో ధర్నాలు పికిటింగ్ లు మొత్తం ఒక సంవత్సరం పాటు నిరాహార దీక్షలు బందులు చేస్తూ అరెస్ట్ లు అయినాము . లాఠీ దెబ్బలు తిన్నాము . జైలుకు , సెంట్రల్ జైలుకు వెళ్ళాము . అయిన గత పాలకులు మమ్ములను ఆనాటి నుండి ఈనాటి వరకు మోసం చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాబట్టి పై నిర్ణయానికి మేమంతా కలిసి కట్టుగా ప్రెస్ మీట్ ల ద్వారా నిర్ణయించుకున్నాము . రాబోయే ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని అందరికి వినతి పత్రాలు ఇస్తున్నాము . కావున దయతో అంగీకరించి పై విషయాలలో మాకు న్యాయం చేయగలరని కోరారు . ఈ కార్యక్రమంలో గౌర అధ్యక్షులు కుతంబాక శ్రీనివాసరావు , సెక్రటరీ సంగం వీరభద్రం , ఎండి ముజఫర్దీన్ , పసుపులేటి కృష్ణ , ఎన్ రమేష్ బాబు , పొదిలి వెంకటేశ్వర్లు , ఎం అప్పారావు , భవాని సింగ్ , రమి రెడ్డి , సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడను కలిసిన ఉపాధి ఉద్యోగ జేఏసీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్. అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని విడిఓఎస్ కాలనిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉపాధిహామీ ఉద్యోగ జేఏసీ నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పే స్కెల్ కు సంబంధించిన వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉపాధిహామీ ఉద్యోగుల పే స్కెల్ సమస్య విషయం గూర్చి మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి మాట్లాడతానని తెలిపినట్లు చెప్పారు. ఉపాధిహామీ ఉద్యోగుల సమస్య పట్ల స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఉపాధిహామీ జేఏసీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్ జి.నరసింహ రావు,రాష్ట్ర జాక్ లీడర్లు ఎండీ.జలీల్ ఖాన్, లీడర్లు యం.శ్రీనివాస్,సత్యనారాయణ, నరసింహ రెడ్డి, గీతాంజలి,మోహన్,నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయధ పోరాట స్ఫూర్తితో

# పాలకులపై పోరాడాలి

**చరిత్రను వక్రీకరిస్తున్నా బిజెపి, బీఆర్ఎస్**

**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం నలుమూలల నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయధ పోరాట స్ఫూర్తితో నేడు పాలిస్తున్న పాలకులపై పోరాడాలని, అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నా బిజెపి బీఆర్ఎస్ పార్టీ లకు బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సభ జరిగింది . తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు వేముల సదానంద ఆధ్వర్యంలో తెలంగాణ రైతన్న పోరాట గీతాలు ఆలపించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ జమిందార్ లు జగీర్ధార్లు రజకార్లకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని అసలు సాయధ పోరాటం చేసే సమయంలో లేని బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు ఓట్లు సీట్ల కోసం సాయధ పోరాట పటిమను నిసీగ్గుగా బరితెగించి పోటాపోటీగా నిర్వహిం చడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. తెలంగ ణ రైతాంగ సాయుధ పోరాటానికి వార సులు కమ్యూనిస్టు పార్టీలే అన్నారు . పదిలక్షల ఎకరాల భూమి పంచిన ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. బిజెపి గొప్పగా చెబుతున్న పటేల్ సైన్యాలు 2500 మంది కాల్చి చంపారని, తెలంగాణలో ప్రతి అంగుళం భూమి కమ్యూనిస్టు రక్తంతో తడిసిందనని అన్నారు . తెలంగాణలో 10 లక్షలు ఎకరాలు హక్కు కల్పించేదాకా పోరాడింది కమ్యూనిస్టులే అని, అ పోరాటంలో నాలుగు వేల మంది ప్రాణాలు అర్పించి, 50 వేలమంది చిత్రహింసలు పడి కారాగాలు వెళితే కమ్యూని స్టులు ప్రస్తావని రాకుండా ఉత్సవాలు జరిపే నిచ నికృష్ట బుద్ధి బీజేపీ అని, ఈ కుట్రలు కుతంత్రా లు తెలంగాణ గడ్డపై చెల్లవని, నాటి అమరుల ఆశయాలను, పోరాటాల లక్ష్యాలను ముందుకు తీసుకెళ్దామని అన్నారు.



**ఖమ్మం నలుమూలల నుండి ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ విజయవంతం కోరుతూ ఖమ్మం నలుమూలల నుండి సిపిఎం కార్యకర్తలు భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తమ్మినేని గారు మాట్లాడేయి మరలా పంపిస్తాం ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, వైవిక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణ వెంకటేశ్వరరావు. మాచర్ల భారతి, ఎం సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అఫ్రో సమీనా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్రివేణిలో మహాగణపతికి మహానీరాజనం

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు గ్రీన్ గణేశా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా విగ్రహాలకు శాస్త్రోచిత పూజలను నిర్వహించి విద్యార్థులకు ప్రసాదాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆరాధన అంటే విఘ్నేశ్వరుని రూపంలోని ప్రత్యేకతలు అర్థం చేసుకొని మానవులు దానికి అనుగుణంగా జీవనము కొనసాగించాలని తెలియజేస్తూ విగ్నేశ్వరుని రూపంలో ఏనుగు తల బుద్ధి బలానికి పెద్ద బొజ్జ సృష్టి యోగ రహస్యాలు కలిగిన స్థానం చిన్ని కన్నులు తీక్షణమైన దృష్టికి పెద్ద చెవులు చక్కని మాటలు వినడానికి నాలుగు భుజాలు చతుర్విధ పురుషార్థాల సాధనకు మూషిక వాహనం కోరికలను అదుపులో ఉంచుకోవడానికి చిహ్నాలు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తికి బుద్ధి బలానికి అద్భుతమైన




కార్యశక్తికి విగ్నేశ్వరుడు చిహ్నమని వినాయక నవరాత్రులు అంటే కేవలం ఉత్సవం కాదని అది మానవ జీవనానికి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 1254 కార్లతో విజయభేరికి

# పొంగులేటి శ్రేణులు

**సభ విజయవంతంలో ఖమ్మం సత్తా చాటేందుకు ఉవ్విళ్లూ**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

విజయభేరి విజయవంతంలో ఖమ్మం సత్తాచాటాలని ఉమ్మడి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పొంగులేటి శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సుమారు 1254 కార్లలో తరలివెళ్లేందుకు భారీ ఏర్పాట్లు చేసుకున్నారు. తొలుత ఉదయం 10గంటల కల్లా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కార్లన్ని ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ కు చేరుకుంటాయి. తదనంతరం ఆ కార్లన్ని ర్యాలీగా బయలుదేరి విజయభేరి సభ జరిగే ప్రాంగణానికి చేరుకుంటాయి. భారీ జెండాలు, ప్లెక్సీలు, కార్లకు స్టిక్కర్లతో ప్రదర్శనగా వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. పాలేరు నుంచి 180, ఖమ్మం నుంచి 240, వైరా నుంచి 115, సత్తుపల్లి నుంచి 150, మధిర నుంచి 105, ఇల్లందు నుంచి 145, కొత్తగూడెం నుంచి 105, అశ్వారావుపేట నుంచి 109, భద్రాచలం నుంచి 30, పినపాక నుంచి 75 కార్లతో విజయభేరికి పొంగులేటి శ్రేణులు తరలనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

# నామ ముత్తయ్య ట్రస్ట్ ఔదార్యం

**నామ కు ఆటో డ్రైవర్ల మద్దతు**

**చంద్రుపట్లలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖాకీ చొక్కాలు పంపిణీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. అన్ని యూనియన్లకు చెందిన ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరై, ఖాకీ చొక్కాలు అందుకుంటూ , ఎంపీ నామ నాగేశ్వరరావు సేవా నిరతిని ప్రశంచిస్తూ మద్దతుగా నిలుస్తున్నారు. రాబోయే కాలంలో మరింత అండగా ఉండి, నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అంటున్నారు. ఈ నేపద్యంలో తాజాగా కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, రఘునాథ బంజర గ్రామాల ఆటో యూనియన్ సభ్యులకు , గ్రామ పంచాయతీ సిబ్బందికి నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో శనివారం ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంచనీయమని పేర్కొన్నారు. పేదలపై ఉన్న మమకారంతో అబ్బురపడే రీతిలో విభిన్న రీతిలో సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ , పార్టీ నాయకులు వల్లపనేని భాస్కరరావు, పైళ్ళ రాధాకృష్ణ, వల్లపునేని మధు, రామారావు,పొట్రు నవీన్,గద్దె భాస్కరరావు,వల్లపునేనీ శ్రీనివాసరావు ఆటో యూనియన్ అధ్యక్షులు పెరుమళ్ళ అశోక్, ఇనుపనూరు అంజారావు, మొలుగుమాటి సత్యం, పోతురాజు నాగరాజు, వెంకటకృష్ణ,కొత్తపల్లి శ్రీను, పర్సా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికోద్యమంలో ఐక్య పోరాటాల దిక్సూచి ఎస్‌డబ్ల్యూఎఫ్

**ఖమ్మంలో ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**ఎస్ డబ్ల్యూ ఎఫ్ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జెండా ఆవిష్కరణ**
**ఆర్టీసీ కార్మికవర్గ ఐక్యత- హక్కుల సాధన కోసం పోరాటం ఐక్యతా-పోరాటమే"ఎస్ డబ్ల్యూ ఎఫ్ నినాదం**
**ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నాం**
**విలీనం కంటే ముందున్న సమస్యలను వెంటనే పరిష్కరించండి**
**సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు**
**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఆర్టీసీ కార్మికోద్యమంలో ఐక్య పోరాటాలకు దిక్సూచిగా,ఐక్య పోరాటాల సంఘం గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అగ్రభాగాన నిలిచిందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావంతోనే ఆర్టీసీలో ఐక్య పోరాటాల ఒరవడి ప్రారంభమైందని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు( ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఖమ్మం లోని సి హెచ్ వి రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 45వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఐక్యపోరాటాలు వర్ధిల్లాలనే కార్యకర్తల నినాదాల మధ్య శ్వేతారుణ ఎస్ డబ్ల్యు ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ చంద్ర వెంకట్రామయ్య (సిహెచ్ వి రామయ్య) చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాల సంఘం గా ఆర్టీసీ రంగంలో అనేక ఐక్య పోరాటాల రూపకల్పనలో, నిర్మాణంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అగ్రభాగాన నిలిచిందని, ఐక్య పోరాటాల నినాదాన్ని కార్మికులందరి నోటా పలికించి ఐక్య పోరాటాల సంఘం గా అందరి హృదయాలలో నిలిచిందని యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటాలతోనే సంస్థను రక్షించుకొంటూ అనేక విజయాలు సాధించారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆర్టీసీ కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉంటూ, ఐక్య పోరాట మార్గంలో పయనించాలని రాష్ట్రంలోని యావత్ కార్మిక వర్గానికి ఐక్య పోరాటాల మార్గంలో ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గా




సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని,అదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా ప్రభుత్వంలో విలీనం తర్వాత తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం జరగకూడదనేదే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని,దీనికి సంబంధించి ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా అధ్యయనం చేసిన సమస్యలను,పరిష్కారాలను ఆర్టీసీ యాజమాన్యం ముందు ప్రభుత్వం ముందు తెలియజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ ద్వారా ఇప్పటివరకు కొనసాగుతున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే,ప్రభుత్వంలో విలీనమైన తరువాత ప్రభుత్వం ద్వారా మరిన్ని సంక్షేమ ఫలితాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.గడచిన సంవత్సరంనర కాలంగా ఆర్టీసీ లోని సహకార సంఘం (సిసిఎస్) ద్వారా ఋణాలు పొందే సౌకర్యం లేకుండా,ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) విత్ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో పిల్లల పెళ్లిళు ్ల,చదువుల కోసం ఫీజుల విషయంలో ఆర్టీసీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని లింగమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,యాజమాన్యం వెంటనే ఆర్టీసీ కార్మికుల ఆర్థిక ఇబ్బందులు తొలగించే విధంగా సిసిఎస్ కు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని,ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) ఋణాలు మంజూరు చేయాలని ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన 2017,2021 పే స్కేల్స్ వెంటనే అమలు చేయాలని,2013 పేస్కిల్స్ లో పెండింగ్ లో ఉన్న 50 శాతం ఎరియర్స్ బాండ్ల నగదును వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి చెల్లించాల్సిన సెటిల్మెంట్ డబ్బులను వెంటనే చెల్లించి వారికి భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్ వి రామయ్య చిత్రపటానికి పాల్గొన్న సభ్యులందరూ పూలతో నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఉపాధ్యక్షులు వి.రమేష్,ఖమ్మం డిపో సహాయ కార్యదర్శి పగిళ్లపల్లి నరసింహారావు నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,ఎ.కిరణ్,ఐతంరాజు నాగేశ్వరరావు,బి.భాస్కర్,ఎండి.గౌస్,బి.వెంకటేశ్వర్లు,బి.శంకర్,ఆర్.ఈ.ఎన్.కుమార్,గడ్డం వెంకయ్య,ఎండి. మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలి

**సెప్టెంబర్ 17 ను సమైక్యతా దినోత్సవం గా ఎ విధంగా పేర్కొంటారు.**
**నిజాంను, కాసీం రజ్వీని కాపాడిన పటేల్ విమోచన కల్పించారా...?**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంఐఎంకు లొంగి సెప్టెంబర్ 17ను సమైక్యతా దినంగా ప్రకటించారని, కేసిఆర్ కు ధైర్యం ఉంటే తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవంగా గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామం లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహనికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణాకు 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని,హైదరాబాద్ సంస్థానంలో నిజాం పీడ తొలగకపోవడం వల్లనే సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని చెప్పారు. దాంతో నిజాం కు గత్యంతరం లేకనే కేంద్రం లోని పటేల్ ప్రభుత్వానికి యూనియన్ సైన్యాలు లొంగిపోయారని, అప్పటికే తెలంగాణా లోని భూస్వాములు, దేశ్ ముఖ్ లు గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్ళారని తెలిపారు. సిపిఐ ఆద్వర్యంలో మూడు వేల గ్రామాలను విముక్తి చేయడం, పది లక్షల



ఎకరాల భూమిని పంచడం జరిగిందని, ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని అన్నారు. అంతటి మహత్తర పోరాటం ప్రపంచంలోనే ఎక్కడా జరుగలేదని, నేడు సాయుధ పోరాటాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు. బీజేపీ చెబుతున్నట్లుగా పటేల్ ప్రభుత్వం విమోచన చేస్తే ప్రజలపై అకృత్యాలకు పాల్పడిన శత్రు రాజు నిజాం కు రాజ్ ప్రముఖ్ బిరుదు ఎందుకు ఇచ్చి,ఏటా కోటి రూపాయల భరణం ఎందుకు ఇచ్చారని, కాసీం రజ్వీని పాకిస్తాన్ కు పారిపోయేందుకు అవకాశం ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సాయుధ పోరాటాన్ని బీజేపీ నాయకులు హిందూ, ముస్లిం ల గొడవగా చిత్రీకరిస్తున్నారని, అసలు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలోనే మఖ్దుం మొయినుద్దీన్ ఉన్నారని, ఆ పోరాటంలో షేక్ బందగీ, షోయాబుల్లా ఖాన్ లాంటి ఎందరో ముస్లిం లు చనిపోయారని అన్నారు.చింతకాని మండలం సాయుధ పోరాటానికి ధన్నుగా నిలిచిందని ఈ పోరాటం లోమండలానికి చెందిన తమ్మినేని బుచ్చయ్య, సామినేని గోపయ్యా, మడుపల్లి విరాస్వామీ, చావా సాంబయ్య, తుళ్లూరు నర్సింహా య్య, సీతారామాయ్య, మట్టా వెంకులు, మద్దిన్ని కోటయ్య, బత్తుల అప్పయ్య తదితరులు పాల్గొన్నారన్నారు.ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాయుధ పోరాటం పేరెత్తకుండా ఎంఐఎంకు భయపడి సెప్టెంబర్ 17న సమైక్యతా దినోత్సవం పేరుతో వేడుకలు జరుపుతున్నారని, కేసిఆర్ కు ప్రజలపై ప్రేమ ఉంటే తెలంగాణ విలీన దినోత్సవం పేరుతో అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే సాయుధ పోరాటాన్ని వక్రీకరించి అవమానించి నట్లుగానే బావిస్తామని చెప్పారు. ఆ పోరాటంలో అసువులు బాసిన కమ్యూనిస్టు వీరులను గుర్తించి గౌరవించాలని, ఎంఐఎం ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. హైదరాబాద్ కు వస్తున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా దీనిని భూస్వాముల పై జరిగిన పోరాటమే నని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏపూరి రవీంద్ర బాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్,జిల్లా సమితి సభ్యులు పగిడిపల్లి యేసు, దుసరి గోపాలా రావు, అబ్బురి మహేష్ మండల నాయకులు పదిమలా వెంకటనర్సయ్య, బక్కిరెడ్డి, తాళ్ళూరియాదగిరి, రమేష్, జానకిరాములు, జాన్, విజయ్, రమేష్, కోటయ్య, పుల్లాసాహెబ్ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.